# 7న గుమ్మడిదలలో హరీష్ రావు రోడ్ షో

### భారీ బహిరంగ సభ కోసం ప్రాంగణం పరిశీలన

గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 5 ( సిరి న్యూస్): గుమ్మడిదల మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ఈనెల 7వ తేదీన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రోడ్డు షో తో పాటు బహిరంగ సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ గుమ్మడిదల మున్సిపాలిటీ ఇంచార్జ్ పట్నం మాణిక్యం, రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు.

13



తెలుగు డిజిటల్ దినపత్రిక
సిరి
...People Voice | www.siridaily.com
శుక్రవారం, ఫిబ్రవరి 6, 2026 | సంపుటి-2 సంచిక-48 పేజీలు-16
The Largest Readers Local Digital Daily



# పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు



## రామాయంపేటను నిండా ముంచింది

- అభివృద్ధి లేక అల్లాడుతుంది
- బీఆర్ఎస్-కాంగ్రెస్ పనితీరుపై మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు విమర్శలు
- రామాయంపేటలో మున్సిపల్ సంకల్ప సభకు భారీ స్పందన
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ శంఖారావం



రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన విజయ సంకల్ప సభకు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఈ సభకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి మంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథులుగా హాజరై బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. సభలో మాట్లాడిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు అధికార, ప్రతిపక్ష పార్టీలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "రెండు కన్నులు అన్న హరీష్ రావు రామాయంపేటకు ఏమిచ్చిండు?" అంటూ ప్రశ్నించారు. "కోమటి చెరువు ను అభివృద్ధి చేసుకున్నావ్, మాజీ ఎమ్మెల్యే పద్మక్క రూ. 10 కోట్లు రామయంపేట పట్టణంలోని మల్లె చెరువు అభివృద్ధి కోసం ఎందుకు అడగలేదు?" అంటూ నిలదీశారు. ప్రసంగంలో ముఖ్యంగా రామాయంపేటకు నియోజకవర్గం ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించిన రఘునందన్ రావు, ఇది పట్టణ భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్నారు.

- రామాయంపేట, (సిరి న్యూస్)

10



3

## మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ ఇస్తామని చెప్పి

# మోసం చేశారు

- రెండున్నర కోట్లు స్కాము చేసిన వ్యక్తికి టికెట్ ఇచ్చారు
- కంటతడి పెట్టిన దంపతులు చింతల బాలమణి రాములు

# రామాయంపేట అభివృద్ధే లక్ష్యం

- కాంగ్రెస్ తోనే భవిష్యత్ భరోసా
- క్షణం తీరిక లేకుండా ప్రచారం సాగిస్తున్న గజవాడ నాగరాజు గుప్తా
- 10 వార్డుల్లో కాంగ్రెస్ జెండా
- ప్రజల ఆశీర్వాదాలు, దీవెనలు కాంగ్రెస్ పార్టీ కే..

4





రామాయంపేట, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్) రామాయంపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. పట్టణ పరిధిలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విరామం లేకుండా చేపడుతున్న ప్రచారం ప్రజల్లో విశేష స్పందన రాబడుతోంది. ప్రతిరోజూ ర్యాలీలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారాలతో కాంగ్రెస్ శ్రేణులు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంటున్నారు. యువకుడు, ఉత్సాహవంతుడు, అందరిని ఆదుకొనే మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజవాడ నాగరాజు గుప్తా రామాయంపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగుర వేయడానికి నిరంతరం కష్టపడుతున్నారు. ఈయనతో పాటు ఆయన భార్య బెజవాడ లావణ్య ఒకటో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు.





# రామాయంపేటను అందంగా మారుస్తా

- కాంగ్రెస్ కు కాకుండా వేరే ఇతర పార్టీలకు ఓట్లు వేస్తే దండగే
- హరీష్ రావు పై తీవ్ర విమర్శలు
- కాంగ్రెస్ కు మెజార్టీ స్థానాలు దక్కే అవకాశం
- రామాయంపేటలో ఎమ్మెల్యే రోడ్ షోలు.. సభలతో బిజీబిజీ
- ఆకట్టుకుంటున్న ఎమ్మెల్యే ప్రసంగం

**(డి.జి. శ్రీనివాస శర్మ)**

**రామాయంపేట, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్)**

మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కాకుండా వేరే ఇతర పార్టీలకు ఓట్లు వేస్తే దండగే నని, మాజీ మంత్రి హరీష్ రావు రామాయంపేట ను దత్తత తీసుకొని నిండా ముంచాడని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. ఎన్నికల ప్రచార సభల్లో భాగంగా బుధ, గురువారాల్లో వరుసగా రామాయంపేట పట్టణంలోని 3,5,9,11 వార్డుల్లో రోడ్ షోలు, సమావేశాలు నిర్వ హించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆ ర్ఎస్ పార్టీ 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నదని, ఉన్న ప్రజలకు ఏమి చేయలేకపోయిందని ఆయన విమర్శించారు. ఆ పార్టీ నాయకులకు దోచుకోవడం దాచుకోవడం తప్ప, అభివృద్ధి విషయంలో ఎంత మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని అన్నారు. అప్పటి టిఆర్ఎస్ పార్టీ మాజీ మంత్రి హరీష్ రావు పై తీవ్ర విమర్శలు చేశారు. రామాయంపేటను హరీష్ రావు దత్తత తీసుకొా ని అభివృద్ధి చేయకుండా నాశనం చేశాడనీ ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు y పుష్పాంజలి రమేష్ రెడ్డి, గూగులోతు రవి, దేవుని రంజిత్, డాకి శ్యామల స్వామి, పోచమ్మల నవనీత గణేష్ లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మనకు ఎక్కువ స్థానాలు వస్తేనే చైర్మన్ మన వ్యక్తి అవుతాడని తెలిపారు. ఎట్టి పరిస్థితులను కాంగ్రెస్కు తప్ప వేరే ఇతర పార్టీలకు ఓటు వేయవద్దని ఆయన పదే పదే విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే, వారి వెంట నేను ఉంటానని, ఇంకా మూడేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుందని, ఆ తర్వాత కూడా కాంగ్రెస్ వస్తుందని తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజవాడ నాగరాజు గుప్తా మాట్లాడుతూ రామాయంపేట పట్టణాన్ని అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ప్రస్తుతం మనందరికీ ఎమ్మెల్యే రోహిత్ రావు ఉన్నాడని ఆయన సహకారంతో రామాయంపేట మున్సిపాలిటీనీ అభివృద్ధి చేసుకుం టామని తెలిపారు. మున్సిపల్ ఇంచార్జి మైపాల్ రెడ్డి మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీలో ఉన్న 12 వార్డులకు గాను పది వార్డుల వరకు గెలుచుకుంటామని తెలిపారు. ఎమ్మెల్యే ,మాజీ ఎమ్మెల్యే సహా సహకారాలతో రామాయంపేట పట్టణాన్ని నందనవనంగా తీర్చిదిద్దుతామని ఆయన హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో రామాయంపేట మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు సరాపు యాదగిరి, బండారి మహేందర్ రెడ్డి, రావి పల్లి అమర సీనారెడ్డి, పార్టీ పట్టణాధ్యక్షుడు చింతల స్వామి, కల్వకుంట స్వామి, పిట్ల ప్రకాష్, ఇ.సంతోష్. మధు నాల స్వామి గౌడ్ తో పాటు పనులు పాల్గొన్నారు.











# మున్సిపల్ ఎన్నికల్లో టికెట్ ఇస్తామని చెప్పి మోసం చేశారు

- **రెండున్నర కోట్లు స్కామ్ చేసిన వ్యక్తికి టికెట్ ఇచ్చారు**
- **కంటతడి పెట్టిన దంపతులు చింతల బాలమణి రాములు**

**రామాయంపేట, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్)** స్కామ్ లు చేసినవారికి బీఆర్ఎస్ టికెట్లు ఇవ్వడం జరుగుతుందని ,నమ్మించి మోసం చేసి బజారున పాడేసిన ఘనత బిఆర్ఎస్ పార్టీకి దక్కుతుందని బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థి, ఐదవ వార్డు రామయంపేట మున్సిపల్ కౌన్సిలర్ అభ్యర్థి అయిన చింతల బాలమణి రాములు ఆవేదన వ్యక్తం చేశారు.ప్రతిరోజు గృహిణిగా ఉండి ఇంట్లో పూజలు చేసుకునే మహిళనని ,తనను అనవసరంగా రోడ్డుపై వేసి ఇబ్బందుల గురి చేశారని ,బిఆర్ఎస్ బి ఫామ్ ఇస్తామని చెప్పి పార్టీ నాయకులు మోసం చేశారని ,మమ్మల్ని మనోవేదన గురిచేసిందని ఆమె కన్నీరు మున్నీరయ్యారు. బుధవారం నాడు రామాయంపేట మున్సిపల్ లోని చింతల బాలమణి రాములు నివాస గృహంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భార్యాభర్తలు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ అంటేనే మోసపూరిత పార్టీ అని, 24 సంవత్సరాలుగా పార్టీ జెండాలు మోసి పార్టీ అభివృద్ధి కోసం ఎనలేని కృషి చేసినా గుర్తింపు ఇవ్వలేదని, కుంభకోణాలు చేసిన వ్యక్తికే బీఫామ్ ఇచ్చి బరిలో ఉంచారని వారు ఆవేదన వ్యక్తం చేశారు .రాబోయే రోజుల్లో రామాయంపేట పట్టణంలో టిఆర్ఎస్ గల్లంత అవుతుందని ,రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తనను రోటి మేకర్ గుర్తుపై ఓటేసి గెలిపించాలని ఆమె కోరారు . రామాయంపేట మండలంలో బీఆర్ఎస్ పార్టీ అభివృద్ధి కోసం 24 సంవత్సరాలుగా జెండాలు మోసి ,పార్టీ ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చిన తన భర్త రాములు ముందుండి పని చేశారని ,అలాంటి వ్యక్తికే మోసం చేసిన ఘనత ఒక టిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందని ఆమె ఆవేదన వ్యక్తపరిచారు.

## రామాయంపేట మున్సిపల్ కార్యాలయంలో..

స్కాములు చేసిన వ్యక్తికే బీఫామ్ ఇచ్చి బరిలో ఉంచడం ఎంతవరకు సమంజసమని వారు ప్రశ్నించారు.ఈనెల 11వ తేదీన జరిగే మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ గల్లంతవ్వడం ఖాయమని, మోసపూరిత పార్టీ అంటే టిఆర్ఎస్ పార్టీ అని ఆమె ఆరోపించారు.నామినేషన్ల సమయంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు వెంటుండి నామినేషన్ వేయించడం జరిగిందని ,నామినేషన్ లు పూర్తయ్యే వరకు కూడా బీఫాం మీకే రావడం జరుగుతుందని, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మీరే అని నాయకులు చెప్పడం జరిగిందని, మాజీ ఎమ్మెల్యే టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి ఆదేశాల మేరకు ఇంటింటా ప్రచారం చేస్తూ తమకు ఓటు వేయాలని ఓటర్లను ప్రాధేయపడ్డామని వారన్నారు, చివరకు బీఫామ్ తమకు ఇవ్వకుండా రెండున్నర కోట్లు స్కాన్ చేసిన వ్యక్తి అంటూ టిఆర్ఎస్ నాయకులు వెల్లడించి చివరికి అతనికే బీఫామ్ ఇవ్వడం లో ఆంతర్యం ఏమిటని వారు ప్రశ్నించారు. అన్ని విషయాలను సైతం ప్రజలు గమనిస్తున్నారని స్కాములు చేసిన వ్యక్తి నీ,అభివృద్ధి పరిచిన వ్యక్తులను ప్రజలు గమనిస్తున్నారని, స్వతంత్ర అభ్యర్థి బీఆర్ఎస్ రెబల్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన తనను గెలిపించాలంటూ చింతల బాలమణి రాములు సూచించారు.





# రానున్నది బీఆర్ఎస్ ప్రభుత్వమే

**సంగారెడ్డి ఫిబ్రవరి 06 ( సిరి న్యూస్ ):** రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, బిఆర్ఎస్ పార్టీతోనే పట్టణాల అభివృద్ధి సాధ్యమని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని 20, 21 వార్డుల బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ఆయన విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ రజక సంఘం అధ్యక్షులు శివరాజ్ బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పార్టీ కండువా కప్పి వారికి ఘనంగా స్వాగతం పలికారు. అలవి కానీ హామీలతో ప్రజలను మభ్య పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మున్సిపల్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు సంవత్సరాలుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదని విమర్శించారు. మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వం రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయా వార్డుల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రామాయంపేట అభివృద్ధే లక్ష్యం

- కాంగ్రెస్‌తోనే భవిష్యత్ భరోసా
- క్షణం తీరిక లేకుండా ప్రచారం సాగిస్తున్న గజవాడ నాగరాజు గుప్తా
- 10 వార్డుల్లో కాంగ్రెస్ జెండా
- ప్రజల ఆశీర్వాదాలు, దీవెనలు కాంగ్రెస్ పార్టీ కే

(డి.జి.శ్రీనివాస శర్మ)

**రామాయంపేట, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్):** రామాయంపేట పట్టణంలో మున్సిపల్ ఎన్నికల వాతావరణం రోజురోజుకు వేడెక్కుతోంది. పట్టణ పరిధిలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ విరామం లేకుండా చేపడుతున్న ప్రచారం ప్రజల్లో విశేష స్పందన రాబడుతోంది. ప్రతిరోజూ ర్యాలీలు, సమావేశాలు, ఇంటింటి ప్రచారాలతో కాంగ్రెస్ శ్రేణులు ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంటున్నారు. యువకుడు, ఉత్సాహవంతుడు, అందరిని ఆదుకొనే మనస్తత్వం ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు గజవాడ నాగరాజు గుప్తా రామాయంపేట మున్సిపాలిటీపై కాంగ్రెస్ జెండా ఎగుర వేయడానికి నిరంతరం కష్టపడుతున్నారు. ఈయనతో పాటు ఆయన భార్య బెజవాడ లావణ్య ఒకటో వార్డు కౌన్సిలర్ గా పోటీ చేస్తున్నారు. "అధికారం కాదు--- అభివృద్ధే లక్ష్యం" అన్న నినాదంతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీ--- రామాయంపేటను సమగ్రంగా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ప్రజల ముందుకు వస్తోంది. ఈ ఎన్నికల్లో రాజన్న గెలుపు తథ్యమని, ఆయన భార్య గజవాడ లావణ్య మున్సిపల్ చైర్మన్ అవుతుందని పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆయన సతీమణి లావణ్య మున్సిపల్ చైర్మన్ పదవికి పోటీ చేస్తూ, ఒకటో వార్డులో కౌన్సిలర్‌గా బరిలో నిలవడంతో ప్రచారానికి మరింత బలం చేకూరింది.



## లావణ్య ప్రచారానికి అపూర్వ స్పందన..


దళితవాడలో ఆమె చేపట్టిన ప్రచారానికి అపూర్వ స్పందన లభించింది. మహిళలు నీరాజనాలు పలుకుతూ, వృద్ధులు ఆశీర్వాదం అందిస్తూ, యువత ఉత్సాహంగా మద్దతు తెలపడం గమనార్హం. అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున కాంగ్రెస్‌కు మద్దతుగా నిలుస్తుండటం రామాయంపేటలో మార్పుకు సంకేతంగా మారింది. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎన్నికల ఇన్చార్జ్ మైపాల్ రెడ్డి పాల్గొని ప్రజలనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. "ప్రజల నమ్మకమే కాంగ్రెస్ పార్టీ బలం. సమస్యలపై రాజకీయం కాదు--- పరిష్కారాలే మా లక్ష్యం" అని స్పష్టం చేశారు. తాగునీరు, డ్రైనేజీ, రోడ్లు, పారిశుద్ధ్యం, ఉపాధి వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడమే కాంగ్రెస్ పార్టీ విధానమని అన్నారు. ప్రజల ఆశీస్సులు, మద్దతుతో ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో అభ్యర్థులకు ధైర్యం, అవగాహన కల్పించేందుకు మంత్రి వెంకటస్వామి బుధవారం నాడు రామాయంపేటకు విచ్చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ .. "రామాయంపేట అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వమే సరైన దిశ చూపుతోంది. ఈ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలి" అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేస్తూ, అభివృద్ధికి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఈసారి రామాయంపేటలో పోటీ కేవలం గెలుపు–ఓటముల మధ్య కాదు**

- **అభివృద్ధి – నిర్లక్ష్యం మధ్య**
- **భరోసా – అనిశ్చితి మధ్య**
- **ప్రజాసేవ – స్వార్థ రాజకీయాల మధ్య**

అన్న భావన బలంగా వ్యక్తమవుతోంది. కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో రామాయంపేటకు స్వర్ణయుగం రావడం ఖాయమని, ప్రజల ఆశీస్సులతో పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని కాంగ్రెస్ నేతలు స్పష్టం చేస్తున్నారు.





# 10వ వార్డు భవిష్యత్తు మీ ఒక్క ఓటుతో మారుతుంది

- ఆడపడుచుగా మాట్లాడుతున్న ఒక్కసారి అవకాశం ఇచ్చి చూడండి...
- వార్డు రూపురేఖలు మారుస్తా
- పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎనిశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా


*(డి.జి. శ్రీనివాస శర్మ)*

**రామాయంపేట, ఫిబ్రవరి 5( సిరి న్యూస్)**

ఒక్క అవకాశం ఇచ్చి చూడండి, గతంలో చాలా మందికి ఇచ్చారు, ఈసారి మీ బలంతో ముందుకు వస్తున్నా...... అంటూ పదవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎనీశెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా తెలిపారు. రామాయంపేట మున్సిపల్ పదవ వార్డులో ఈసారి ఎన్నికలు సాధారణమైనవి కావు. ఇది కేవలం ఓటు వేయడమే గాదు___ మార్పును ఎంచుకోవడం. నమ్మకాన్ని నిలబెట్టడం. ఒక ఆడబిడ్డకు బలం ఇవ్వడం. ఆ మార్పుకు ప్రతీకగా నిలుస్తున్నారు.. ఎని శెట్టి శ్రీవాణి అశోక్ గుప్తా. ఆడబిడ్డ మాట___ ప్రజల మనసుల్లో నేరుగా* "పదవి కోసం కాదు___ ప్రజల కోసం" అన్న భావంతో ముందుకు సాగుతున్న శ్రీవాణి, పదవ వార్డులో ఇంటింటా తిరుగుతూ ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుం టున్నారు. మహిళల బాధలు, వృద్ధుల వేదనలు, యువత ఆశలు .. ఏది విన్నా స్పందన ఉంది___ ఏ సమస్యైనా పరిష్కార దిశ ఉంది. "ఆడబిడ్డను నమ్మండి___ మీ వార్డును అభివృద్ధి చేస్తా" అన్న ఆమె మాటలు ఈరోజు మహిళల నోళ్లలో నినాదంగా మారుతున్నాయి. అధికారం కాదు___ సేవే ఆమె బలం నీటి సమస్యలు, డ్రైనేజీ ఇబ్బందులు, దెబ్బతిన్న రోడ్లు, మహిళల భద్రత, పిల్లల భవిష్యత్తు .. ఇవన్నీ ఆమెకు రాజకీయ అంశాలు కావు.. వ్యక్తిగత బాధ్యతలు. "ప్రజల సమస్యలు నా సమస్యలే. ఎల్లవేళలా మీతోనే ఉంటా" అని చెప్పడమే కాదు.. ఆచరణలో చూపిస్తున్న నాయకురాలు శ్రీవాణి. మహిళలకు భరోసా___ వార్డుకు దిశ ఆడబిడ్డగా వచ్చిన ఈ నాయకురాలిలో మహిళలు తమ భద్రతను చూస్తున్నారు, తమ స్వరానికి విలువను చూస్తున్నారు, తమ పిల్లల భవిష్యత్తుకు ఆశను చూస్తున్నారు. అందుకే .. ఈ ఎన్నికల్లో మహిళల నుంచి ఆమెకు వస్తున్న మద్దతు ఓ నిశ్శబ్ద విప్లవంలా మారుతోంది. ఈసారి మీ ఓటు ఓ ఆశీర్వాదం కావాలి పదవ వార్డులో ఈసారి పోటీ కేవలం పార్టీల మధ్య కాదు___ పాత నిర్లక్ష్యానికి – కొత్త బాధ్యతకు మధ్య. ఖాళీ హామీలకు – నిజమైన సేవకు మధ్య. మీ ఒక్క ఓటుతో ఒక ఆడబిడ్డకు బలం ఇవ్వండి___ మీ వార్డుకు భవిష్యత్తు ఇవ్వండి. మార్పు కావాలంటే___ నమ్మకం కావాలంటే.... శ్రీవాణి అశోక్ గుప్తాను ఘనంగా గెలిపించండి.









# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి
- 9వ వార్డులో టీఆర్ఎస్ జోరు
- ప్రజల మనసులు గెలుచుకుంటున్న జుబేర్

**మెదక్ ప్రతినిధి, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్) :** బీఆర్ఎస్ తోనే అభివృద్ధి సాధ్యమని, కారు గుర్తుపై ఓటేసి జుబేర్ ను గెలిపించాలని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మా దేవేందర్ రెడ్డి ఓటర్లను విజ్ఞప్తి చేశారు. మెదక్ లోని 9వ వార్డు అభ్యర్థి జుబేర్ ను గెలిపించాలని కోరుతూ ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో రేవంత్ సర్కార్ విఫలమైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే కాంగ్రెసోళ్ళు భయపడుతున్నారని విమర్శించారు.గెలిచే సత్తా ఉంటే మా అభ్యర్థులను ఎత్తుకెళ్లుతున్నారని ఆమె ప్రశ్నించారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి ఎదురుగాలి వీస్తోందని,కెసిఆర్ మళ్ళీ సీఎం అవుతున్నారన్నారు.ఆరు గ్యారెంటీ లు,420 హామీలు రెండు లక్షల ఉద్యోగాలు ఏమయ్యాయని ఆమె ప్రశ్నించారు.ఐదు సార్లు పదవిని త్యాగం చేసిన మహానేత కెసిఆర్ అని ఆమె కొనియాడారు.త్యాగాలా మీద తెలంగాణ తెచ్చి అభివృద్ధి చేశామన్నారు.తెలంగాణ లేకపోతె మెదక్ జిల్లా అయ్యేది కాదు.మెదక్ జిల్లా కలలను నిజం చేసింది కెసిఆర్ అన్నారు.బిఆర్ఎస్ పార్టీని దీవించండి.. మెదక్ ను అభివృద్ధి చేసుకుందాం.ఏ కార్యకర్తకు ఏ ఇబ్బంది వచ్చినా మీ పద్మక్క అండగ ఉంటుందన్నారు.

## 9వ వార్డులో టీఆర్ఎస్ జోరు

మెదక్ పట్టణంలోని 9వ వార్డులో టీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా జుబేర్ ప్రజల మధ్యకు వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహిస్తూ ముందుకు సాగుతున్నారు. ఇంటింటి ప్రచారం, ప్రత్యక్ష సంభాషణలతో ప్రజల మనసులను గెలుచుకుంటూ ఆయన సాగిస్తున్న ఎన్నికల ప్రచారానికి ప్రతి చోటా అనూహ్య స్పందన లభిస్తోంది.ప్రజల సమస్యలను నేరుగా వింటూ, వాటికి సాధ్యమైన పరిష్కారాలపై స్పష్టమైన అవగాహనతో ముందుకు రావడమే జుబేర్ గెలుపు దిశగా ముందుకెళ్తున్నారు. ప్రజల సాధకబాధకాలను శ్రద్ధగా వింటున్నారు. తాగునీటి ఇబ్బందులు, డ్రైనేజీ సమస్యలు, రోడ్ల దుస్థితి, పారిశుద్ధ్యం, మహిళల భద్రత వంటి అంశాలపై ప్రజలు వ్యక్తం చేస్తున్న ఆవేదనను గమనించి, వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇస్తున్నారు. ప్రతిరోజూ విరామం లేకుండా ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు చేరువవుతున్న జుబేర్ సరళమైన మాటతీరు, సేవ చేయాలనే నిబద్ధత ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతోంది. అధికారమే లక్ష్యంగా కాకుండా...ప్రజల కోసం పని చేయాలనే తపనతో ముందుకు సాగుతున్న ఆమె నడక అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకుంటోంది. యువత, మహిళలు, వృద్ధులు ఆయనకు మద్దతుగా నిలుస్తూ భారీ మెజార్టీతో గెలిపిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు. టీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ, రాబోయే రోజుల్లో 9వ వార్డును మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానని జుబేర్ భరోసా ఇస్తున్నారు. "ప్రజల ఆశీస్సులే నా బలం...మీ నమ్మకమే నాకు శక్తి" అంటూ ఆయన చేస్తున్న పిలుపు ఓటర్లను ఆకట్టుకుంటోంది. ఈసారి 9 వార్డులో పోటీ కేవలం ఓట్లకే పరిమితం కాకుండా సేవాభావం, ప్రజలతో అనుబంధం,అభివృద్ధిపై నమ్మకం అనే అంశాలపై సాగుతోందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా జుబేర్ గెలుపు సునాయాసమేనని, అయన విజయంతో వార్డు మరింత అభివృద్ధి చెందుతుందని ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.













# మామిళ్ల ఆంజనేయులుకి పెరుగుతున్న ఆదరణ

- **కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్న వైనం**
- **గత అనుభవమే ప్రధాన బలం**
- **గడపగడపకు వెళ్లి ప్రచారం**

**మెదక్, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్) :** మెదక్ మున్సిపాలిటీ ఐదో వార్డులో బీఆర్ఎస్ 5వ వార్డు అభ్యర్థిగా మామిళ్ల ఆంజనేయులు జోష్‌తో సాగిస్తున్న ప్రచారం ఊపందుకుంది. ఒకసారి జడ్పిటీసీగా, మాజీ కౌన్సిలర్ గా చేసిన అనుభవం ఆయనకు ఈ ఎన్నికల్లో ప్రధాన బలంగా మారింది. గురువారం నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. వార్డులోని ప్రతి వీధిలో కార్యకర్తలతో కలిసి తిరుగుతూ మామిళ్ళ ఆంజనేయులు ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. మాజీ జడ్పిటిసి గా గ్రామీణ ప్రాంత అభివృద్ధికి, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ గా పట్టణ సమస్యల పరిష్కారానికి తాను చేసిన సేవలను ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని ఆంజనేయులు తెలిపారు. అనుభవం, పనితనం, ప్రజలకు అందుబాటులో ఉండే నైజమే తన విజయానికి కారణమవుతాయని ధీమా వ్యక్తం చేశారు. ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు 'కారు' గుర్తుతో నినాదాలు చేస్తూ వాతావరణాన్ని ఉత్సాహంగా మార్చారు. ప్రచారం సాగుతున్న కొద్దీ బీఆర్ఎస్ కారు దూసుకుపోతుండటంతో 5వ వార్డులో గెలుపు ఖాయమనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది... ప్రచారంలో వార్డు ఇంచార్జీ లతో తో పాటు బిఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.













# 1వ వార్డులో బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్న ప్రజానీకం

**తూప్రాన్ ఫిబ్రవరి 05 (సిరి న్యూస్):** తూప్రాన్ మున్సిపాలిటీ 1వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థిని బొంది రజిని రవీందర్ గౌడ్ మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా గురువారం రోజు వార్డు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు అశేష జనాదరణ పొందిన నాయకుడు తొలి మాజీ మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ తూప్రాన్ మున్సిపల్ 1వ వార్డు ప్రజల ప్రేమ ఆదరణ పొంది కౌన్సిలర్ గా గెలుపొంది తూప్రాన్ మున్సిపల్ కు తొలి చైర్మన్ పదవికి ఎన్నుకోబడ్డ రవీందర్ గౌడ్ తూప్రాన్ మున్సిపాలిటీ ప్రజలకు 1వ వార్డు అభివృద్ధికి చెప్పింది చెప్పినట్టు చేసి చూపించిన నాయకుడు రవీందర్ గౌడ్ అని ఆమె అన్నారు ఎన్ని ఇబ్బందులు పెట్టిన ఆరోపణలు చేసిన వెనకడుగు వేయకుండా తూప్రాన్ అభివృద్ధి తన లక్ష్యంగా పోరాడి అభివృద్ధిని చేసి ప్రజలకు అందుబాటులోకి తెచ్చినటువంటి నాయకుడు ఎవరంటే తూప్రాన్ తొలి మున్సిపల్ చైర్మన్ రవీందర్ గౌడ్ అని ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడుగా ప్రజల ఆధార అభిమానాన్ని పొందిన రవీందర్ గౌడ్ అందరికీ రాబోయే తరాలకు మంచి జరగాలన్న తపనతో అభివృద్ధి చేసే క్రమంలో ఎక్కడో ఒకచోట కొన్ని రకాల ఇబ్బందులు జరిగి ఉండొచ్చు కానీ మాకు ఎవరిపైన కోపతాపాలు కక్షలు కుట్రలు లేవని ప్రజలు గమనిస్తున్నారని 1వ వార్డులో పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి ఆదరించి బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 1వ వార్డు అభ్యర్థినిగా మీ ముందుకు వస్తున్న బొంది రజిని రవీందర్ గౌడ్ ను మీ అమూల్యమైన ఓట్లు కారు గుర్తుకు వెయ్యాలని భారీ మెజార్టీతో నన్ను గెలిపించి మీ ఇంటి ఆడబిడ్డ గా ఆధార అభిమానాలు చూపించాలని ప్రచారం నిర్వహించిన బొంది రజిని రవీందర్ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కోట్ల రూపాయల నిధులు వచ్చాయి ఎలా ఉన్నా తూప్రాన్ ఏ విధంగా మారిపోయిందో ప్రజలు గమనించాలని ఎంత అభివృద్ధి జరిగింది పేదవారికి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు ఎన్ని కొత్త ఆఫీస్ భవనాలు వచ్చాయి సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు రైతు బీమా రైతు బంధు 24 గంటల ఉచిత కరెంటు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ 2000 రూపాయల పింఛన్లు సామాన్య ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ సకాలంలో రైతన్నలకు యూరియా సరైన సమయంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిన తెలంగాణ తొలి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ ప్రభుత్వానిదే ఆ ఘనత ఇప్పుడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాలనలో ఈ పనులు ఎక్కడైనా జరుగుతున్నాయా కనీసం బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నిర్మించినటువంటి తూప్రాన్ సమీకృత భవనానికి ఫర్నిచర్ ఏర్పాటు చేసి సున్నం వేయలేని పరిస్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీని మళ్లీ గెలిపిస్తే అభివృద్ధి చేస్తాం అనే అబద్ధాలు మానుకోవాలని తిరిగి బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతే అభివృద్ధి పనులు మొదలవుతాయని జరుగుతాయని కారు గుర్తు పై ఓటేసి గెలిపించాలని బొంది రజిని రవీందర్ గౌడ్ ఓటర్లను ప్రభావితం చేసి ప్రచారం నిర్వహించారు తూప్రాన్ ప్రజల పైన మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆశీస్సులు ఎల్లవేళ మన పైన ఉంటాయని ఆశీర్వదించి నన్ను భారీ మెజార్టీతో గెలిపించాలని బొంది రజిని రవీందర్ గౌడ్ కోరారు ప్రచారంలో బిఆర్ఎస్ నాయకులు ఓటర్లు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు ఎవరు బెదిరించినా భయపెట్టిన వచ్చేది మన ప్రభుత్వమేనని తెలిపారు









# అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

- అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్‌ను ఓడించాలి
- మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మా దేవేందర్ రెడ్డి

**మెదక్, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని మాజీ డిప్యూటీ స్పీకర్,బిఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షురాలు పద్మా దేవేందర్ రెడ్డి అన్నారు.గురువారం మెదక్ పట్టణంలోని 5,6,7,8,9,10 వార్డుల్లో బిఆర్ఎస్ అభ్యర్థులు మామిళ్ళ. ఆంజనేయులు,జీవన్ రావ్ మాయ.అనురాధ శ్రీనివాస్, మాయ. గంగామణి మల్లేశం, జుబేర్ అహ్మద్,వనం. లత వెంకటేష్ లకు మద్దతుగా ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పద్మాదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే రెండేళ్లు గడిచిన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, అందువల్ల కాంగ్రెస్కు ఈ ఎన్నికల్లో పోటీ చేసే అర్హత లేదన్నారు. ఆరు గ్యారెంటీల హామీల అమలులో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. మా అక్క చెల్లెళ్లకు రూ.2,500 జీవన భృతి, పెన్షన్ల పెంపు జరగలేదన్నారు.పంటల సాగుకు కేసీఆర్ హయంలో నిరంతరంగా 24 గంటలు విద్యుత్ సరఫరా చేసామని,ప్రస్తుతం 12 గంటలు కూడా సక్రమంగా రావడం లేదని వివరించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. నేను 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నా.. కానీ రెండేళ్లలోనే ప్రభుత్వంపై ఇంత వ్యతిరేకత ఎప్పుడు రాలేద ని పేర్కొన్నారు. మెదక్ మున్సిపల్ లో బి ఆర్ ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు, పట్టణ ప్రజలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ మండల పార్టీ అధ్యక్షులు యం.అంజాగౌడ్ మాజీ ఎంపీపీ కిష్టయ్య, వార్డ్ ఇన్చార్జిలు గట్టయ్య,షాకీర్, ప్రభాకర్,ఎం బిపూర్ మహేష్, రంగారావు,రాజ్ కుమార్, స్వామి, లాలు నాయక్,అంటోని,వినయ్, నాయకులు లింగా రెడ్డి, జైపాల్ రెడ్డి, సోములు,ఫాజిల్, కండెల నర్సింలు,గోపాల కృష్ణ,హరి, ఓమర్ ఫారుక్,స్వామి నాయక్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా 6వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రావ్ పద్మా దేవేందర్ రెడ్డి తో కలిసి వార్డులో విస్తృత ప్రచారం

వార్డు ప్రజల ఆధారాభిమానాలు మరువలేనివి.తనను ఆశీర్వదించండి.. ఆరో వార్డును ని అభివృద్ధి చేస్తానని వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి జీవన్ రావ్ స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి తో కలిసి వార్డు లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా జీవన్ రావ్ మాట్లాడుతూ సీఎం కెసిఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు ల నాయకత్వం లో వార్డు అభివృద్ధి కై కృషి చేస్తానన్నారు. కెసిఆర్ పాలనలోనే మెదక్ లో అనేక అభివృద్ధి పనులు చేపట్టమన్నారు.అర్హులైన పేదలందరికి డబుల్ బెడ్ రూం ఇళ్ళు ఇచ్చామన్నారు పేదలకు కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేశామన్నారు. వార్డు ప్రజల ఆశీస్సులతో ముందుకు వస్తున్నానని, కారు గుర్తు పై ఓటేసి గెలిపించాలని అయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు మెదక్ ప్రజల పైన మాజీమంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయన్నారు.తనను గెలిపిస్తే వార్డు రూపు రేఖలు మారుస్తానన్నారు.
















# పదేళ్లలో బీఆర్ఎస్ చేసిందేమీ లేదు

- రామాయంపేటను నిండా ముంచింది
- అభివృద్ధి లేక అల్లాడుతుంది
- బీఆర్ఎస్‌కాంగ్రెస్ పనితీరుపై మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు విమర్శలు
- రామాయంపేటలో మున్సిపల్ సంకల్ప సభకు బారి స్పందన
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సమక్షంలో బీజేపీ శంఖారావం





**రామాయంపేట, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్)** రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన విజయ సంకల్ప సభకు ప్రజల నుంచి భారీ స్పందన లభించింది. ఈ సభకు కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి మంత్రి కిషన్ రెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు ముఖ్య అతిథులుగా హాజరై బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. సభలో మాట్లాడిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు అధికార, ప్రతిపక్ష పార్టీలపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. “రెండు కన్నులు అన్న హరీష్ రావు రామాయంపేటకు ఏమిచ్చిందు?” అంటూ ప్రశ్నించారు. “కోమటి చెరువు ను అభివృద్ధి చేసుకున్నావ్... మాజీ ఎమ్మెల్యే పద్మక్క రూ.10 కోట్లు రామయంపేట పట్టణంలోని మల్లె చెరువు అభివృద్ధి కోసం ఎందుకు అడగలేదు?” అంటూ నిలదీశారు. ప్రసంగంలో ముఖ్యంగా రామాయంపేటకు నియోజకవర్గం ఏర్పాటు అంశాన్ని ప్రస్తావించిన రఘునందన్ రావు, ఇది పట్టణ భవిష్యత్తుకు కీలకమని పేర్కొన్నారు. నియోజకవర్గం ఏర్పాటుతోనే నిధులు, అధికార పరమైన గుర్తింపు, అభివృద్ధి వేగంగా సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. ఈ దిశగా బీజేపీ కృషి చేస్తుందని తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్ పది ఏళ్ల పాలనలో ఒక్కసారి అయినా రామాయంపేటకు వచ్చిండా? అని ప్రశ్నిస్తూ, RDO కార్యాలయం వచ్చిందా? బీఆర్ఎస్ వచ్చిన తర్వాత మగవాళ్లతో బతుకమ్మ ఆడించారు... ఇదే అభివృద్ధా? అంటూ తీవ్ర విమర్శలు గుప్పించారు. రామయంపేట పట్టణానికి చెందిన చింతల రాములు ను ఎందుకు సస్పెండ్ చేశావు? అంటూ సభలో ఎంపీ రఘునందన్ రావు ప్రశ్నించారు. బీజేపీ అభ్యర్థులను బెదిరిస్తే భయపడరు... బెదిరించి వారిని అవసరమైతే తీహార్ జైలులో చిప్పకూడు తినిపిస్తాం అంటూ రఘునందన్ రావు హెచ్చరించారు. అనంతరం మాట్లాడిన కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి తనకు రామాయంపేటతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేశారు. “1985లో విద్యార్థిగా రామాయంపేటకు వచ్చాను... దివంగత అప్పటి ఎమ్మెల్యే వాసిరెడ్డిని గెలిపించాను” అని చెప్పారు. నాటికి నేటికీ రామాయంపేట అలాగే ఉంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి మెదక్ జిల్లా నుంచి గెలిచిన మాజీ సీఎం కేసీఆర్ ఏమి చేశాడు? అని ప్రశ్నిస్తూ, పది సంవత్సరాలు బీఆర్ఎస్, రెండున్నర ఏళ్లు కాంగ్రెస్ – ఎవ్వరూ రామాయంపేటను అభివృద్ధి చేయలేదు అని ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు రాష్ట్రాన్ని దోచుకున్నారు... కాళేశ్వరం పేరుతో లక్షల కోట్లు కొల్లగొట్టారు అని విమర్శించారు. మహిళలపై చేసిన వాగ్దానాలను గుర్తు చేస్తూ, రూ.2500, తులం బంగారం, స్కూటీ ఏమయ్యాయి? అని నిలదీశారు. రైతులకు సబ్సిడీ ఇస్తోంది మోడీ ప్రభుత్వం అని స్పష్టం చేస్తూ, ఆయుష్మాన్ భారత్‌ను నాడు కేసీఆర్, నేడు రేవంత్ రెడ్డి అడ్డుకుంటున్నారు అని ఆరోపించారు. చివరగా, రామాయంపేట మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని, తమకు అవకాశం ఇస్తే పట్టణాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, ఎంపీ రఘునందన్ రావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ విజయ సంకల్ప సభతో రామాయంపేట మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ ప్రచారానికి కొత్త ఊపు వచ్చిందని రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి... సమావేశంలో గోల్పర్తి గ్రామానికి చెందిన బాపురెడ్డికి మంత్రి కిషన్ రెడ్డి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎన్నికల ప్రచార సభలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాగి రాములు ఉన్నారు.







# 6 వ వార్డులో ఇంటింటి ప్రచారంలో కారుదే జోరు

**తూప్రాన్ ఫిబ్రవరి 05 సిరి న్యూస్ :**తూప్రాన్ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని కొక్కొండ సమతా కాశిరెడ్డి గురువారం రోజు కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు మన కాలనీ అభివృద్ధి జరగాలంటే బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాలనీ ఓటర్ మహాశయులకు విజ్ఞప్తి చేశారు తూప్రాన్ పట్టణం అభివృద్ధి చెందిందంటే కేవలం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాత్రమే అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మాట తప్పిందే కాకుండా గొప్పలకు పోతున్నారని అభివృద్ధి చేసింది ఏమీ లేదన 6 వ వార్డులో ప్రచారం నిర్వహించారు ప్రజల నుండి బిఆర్ఎస్ పార్టీకి మంచి ఆదరణ ఉందని ప్రజలు కారు గుర్తు కె ఓటు వేస్తాం అంటూ ముందుకొచ్చి ప్రచారంలో తిరుగుతున్నారని బిఆర్ఎస్ పార్టీ 6 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని కొక్కొండ సమతా కాశిరెడ్డి ని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు భారీ ఓట్ల మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు తూప్రాన్ మున్సిపాలిటీలో బి ఆర్ ఎస్ అధికారంలో ఉన్నప్పుడు అనేక కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశారని బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాకే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చినటువంటి నిధులతో మాత్రమే పనులు జరిగాయని ఆమె అన్నారు ఆసుపత్రి ఇంటింటా తాగునీరు 2000 రూపాయల పింఛన్లు అందించిన ఘనత కేసీఆర్ బిఆర్ఎస్ పార్టీ గొప్పతనమే కనిపిస్తుందని 6 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని కొక్కొండ సమతా కాశిరెడ్డి గుర్తు చేశారు ప్రజలు అన్ని గమనిస్తున్నారని పెద్దలు చెప్పినట్టుగా అన్నములో రాయి తీయలేనివాళ్ళు వాగు లోకివెళ్లి రాళ్లు ఎరు తామని చెప్పినట్టు ఉన్నది ప్రజలు నవ్వుతున్నారు అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడిచిపోతున్న ఎక్కడి పనులు అక్కడే ఉన్నాయి మళ్లీ గెలిపిస్తే ఉద్ధరిస్తామని నోటికొచ్చిన అబద్ధాలు చెబుతూ మళ్లీ ప్రజల్లోకి వస్తున్నారు గౌరవ పెద్దలు ఓటర్ మహాశయులు కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని మీ కొక్కొండ సమతా కాశిరెడ్డి బిఆర్ఎస్ పార్టీ 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని ప్రచారం నిర్వహించి ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ప్రచారంలో పాల్గొన్న నాయకులు యువకులు కార్యకర్తలు..







Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.

# నేడు బగలాముఖి శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవం!




శివంపేట్ ఫిబ్రవరి 5 ( సిరి న్యూస్) :అత్యంత శక్తి పీఠాలలో ఒకటైన శివంపేట లో వెలిసిన శ్రీ భగలాముఖి శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవ అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతుందని అమ్మవారి ఉపసకులు శాస్త్రుల లక్ష్మి వెంకటేశ్వర శర్మ తెలిపారు. బగలాముఖి ట్రస్ట్ సభ్యుల సహకారంతో నిర్వహించే బగలాముఖి శక్తిపీఠం ప్రతి వార్షికోత్స వేడుకలకు భక్తుల కోలహల మధ్య అమ్మవారికి రుద్రయామాల బగల అష్టోత్తర శతనామార్చనలు అమ్మవారికి ప్రీతి పాత్రమైన పసుపుతో వెయ్యి మంది సువాసీనులతో ఆరిద్రార్చన నిర్వహించడమే కాకుండా విశేష పూజలతో పాటు మహా మంత్రావనం శ్రీ భగలాముఖి అమ్మవారికి పల్లకి సేవను నిర్వహించడం జరుగుతుందని శక్తిపీఠ వ్యవస్థాపకులు బగలాముఖి,ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ తెలిపారు. అమ్మవారి తృతీయ వార్షికోత్సవ జన్మస్థవ వేడుకలకు పుష్పగిరి జగద్గురులు మహాసం స్థానం పీఠాధిపరులు శ్రీ శ్రీ అభినవోదండ విశ్వ శంకర భారతి మహాస్వామి ముఖ్య అతిథులుగా విచ్చేయుచున్నారని ఆయన తెలిపారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోని అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మ వారి ఆశీస్సులు పొందాలని అన్నారు. బగలాముఖి శక్తిపీఠం తృతీయ వార్షికోత్సవ మునకు విచ్చేసిన భక్తులకు, శక్తిపీఠం స్థలదాత పబ్బ స్వరూపారాణి, రమేష్ గుప్తా, పబ్బ స్వాతి, మహేష్ గుప్తా, కుటుంబ సభ్యులు అన్నదానం నిర్వహిస్తున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవల సిందిగా గురు పీఠం ట్రస్ట్ సభ్యులు విజ్ఞప్తి చేశారు.అధిక సంఖ్యలో హాజరై అమ్మవారి ఆశీస్సులను పొందాలని అన్నారు.



# 15 ఏళ్ల నీటి సమస్యకు పరిష్కారం



మనోహరాబాద్, ఫిబ్రవరి 5. సిరి న్యూస్ :15 ఏళ్లుగా తాగునీటికి నోచుకోని ప్రజలకు ఈరోజు నీటి సమస్యకు పరిష్కారం లభించిందని సర్పంచ్ నవ్య నాగరాజ్ గౌడ్ తెలిపారు. గురువారం మండలంలోని కాళ్ళకల్ గ్రామంలోనీ వివేకానంద పాఠశాల వాడలో ఉన్న దాదాపు 100 నివాస గృహాలకు మిషన్ భగీరథ తాగునీటి కనెక్షన్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో ఏర్పాటుచేసిన మిషన్ భగీరథ తాగునీటి కనెక్షన్లను ఈ ప్రాంత వాసులకు ఇవ్వకపోవడంతో తాగునీటికి ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడ్డారని ఆమె తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రత్యేక వాటర్ లైన్ నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు తాగునీటి కొరత తీర్చమన్నారు. అలాగే జాతీయ రహదారి పక్కన ఉన్న బంగారమ్మ దేవాలయం వద్ద లైటింగ్ లేక చీకటి మయంగా మారింది. దీంతో ఆమె ఐమాక్స్ లైట్లను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రవీణ్ ముదిరాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, వార్డు సభ్యులు , నాయకులు పాల్గొన్నారు.



# తూప్రాన్ పోలీసులు డాగ్ స్క్వాడ్ తనిఖీలు చేశారు



తూప్రాన్ ఫిబ్రవరి 05 సిరి న్యూస్ తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు అను మానస్పద ప్రదేశాలలో జనం రద్దీగా ఉండే ప్రాంతాలలో బస్ స్టాండ్ లో పట్టణంలోని పలు షాపింగ్ మాలలో తనిఖీలు నిర్వహించారు కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ఐ గంగరాజు జిల్లా పోలీస్ కేంద్రం నుంచి వచ్చిన పోలీస్ సిబ్బంది డాగ్ స్క్వాడ్ నిర్వహించారు.

### శ్రీ గురు పీఠం శ్రీ దత్తాత్రేయ స్వామి, శిరిడి సాయిబాబా

# ఆలయంలో ప్రత్యేక పూజలు!

- ట్రస్ట్ చైర్మన్ పెద్దగోని జిన్నారం రమాదేవి శివకుమార్ గౌడ్ పుణ్య దంపతులు !!



శివంపేట్ ఫిబ్రవరి 5 (సిరి న్యూస్) : శివ్వంపేట మండలం గూడూరులో ఇటీవల నూతనంగా నిర్మించిన శ్రీ దత్తాత్రేయ స్వామి శిరిడి సాయిబాబా ఆలయాల మందిరాలను నిర్మించి భక్త జనులకు దర్శన భాగ్యం కల్పించిన గుడూర్ గ్రామానికి చెందిన శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ జిన్నారం పెద్దగొని రమాదేవి శివకుమార్ గౌడ్, శ్రీ గురు పీఠంలో శ్రీ దత్తాత్రే మహా స్వామి పంచాయతనం మరియు శ్రీ షిరిడి సాయి బాబా దేవాలయంలో గురువారం సందర్భంగా భక్తులకు అభిషేక అర్చనలు, దత్తాత్రేయ స్వామి స్తోత్రం పరణము, దత్తాత్రేయ స్వామి హారతి ఆలయ పూజారులు శక్తి తివారి ఆశు తివారి వచ్చిన భక్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్ర సాదాలు అందజేశారు. స్వామివారి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయనికి వచ్చిన భక్తులకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వచ్చిన భక్తులకు అన్నదాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు పెద్దగొని స్వరాజ్యలక్ష్మి శ్రీనివాస్ గౌడ్, రాజ్యంబిక్షపతి యాదవ్, పెద్ద గోని శ్రీనివాస్ గౌడ్, స్థానిక గూడూరు గ్రామ సర్పంచ్ బ్యాగరి నర్సయ్య, ఉప సర్పంచ్ కొత్తపేట వెంకటేశం గౌడ్, భీమనపల్లి మురళి.కొడకంచి సుదర్శన్ గౌడ్ బాసంపల్లి పోచగౌడ్ రమేష్ గుప్తా కొండల్ కల్లూరి రాజు కె.వెంకటేష్ యాదగిరి భానుచారి సత్యనారాయణ గౌడ్ శెట్టిపల్లి బిక్షపతి గౌడ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

### సేవాలాల్ జగదాంబ ఆలయ నిర్మాణానికి

# 10 గుంటల భూమి విరాళం చేసిన వారసులు !!!



శివంపేట్ ఫిబ్రవరి 5 ( సిరి న్యూస్) : మండలంలోని శంకర్ తండలో సేవాలాల్ జగదాంబ ఆలయ నిర్మాణానికి లక్షల రూపాయల విలువైన భూమిని విరాళంగా అందించి అందరితో "శబాష్" అని పించుకున్న స్థలదాతలను పలువురు అభినందించారు .. ఇక వివరాలలోకి వెళ్తే..ఉసిరికపల్లి రెవిన్యూ పరిధిలోని శంకర్ తాండ శివారులో వెల్దుర్తి, పాంబండ, ఉసిరికపల్లి ప్రధాన రహదారిని ఆనుకొని ఉన్న సర్వేనెంబర్ 56 లో పది గుంటల భూమిని స్వర్గీయ మాలోత్ లోక్యా, ఫకీరా, కేవ్లా, సోమ్లా, గన్య, లాల్య, జేమ్లా, పాత్ లోత్ ఫకీరా, గన్య, కేతావత్ బిక్య, తుకరామ్ స్మారకార్థం కుటుంబసభ్యులు విరాళంగా అందజేశారు.గజం జాగ కోసం అన్నదమ్ములు గొడవలు పడుతున్న నేటి తరుణంలో లక్షల రూపాయల విలువైన స్థలాన్ని జగదాంబ సేవాలాల్ ఆలయ నిర్మాణానికి అప్పగించగా, అందులో ప్రస్తుతం ఆలయ నిర్మాణ పనులు చకచక సాగిపోతున్నాయి. అడిగిన వెంటనే కాదనకుండా లక్షల విలువచేసే భూములను నిస్వార్థంగా ఆలోచించి, తాండవాసుల అవసరాలకు విరాళంగా అందించిన మాలోత్, పాత్ లోత్, కేతవత్ కుటుంబసభ్యులను ఉసిరికపల్లి గ్రామ ప్రజలతో పాటు, భీమ్లాసక్రు తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని గిరిజన తాండల నాయకులు ప్రత్యేకంగా అభినందించారు. సమాజ సేవలో ఇలాంటి సేవధరులు ఉండడం గొప్పదని పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రశంసలు అందజేశారు.

# ఇంద్రేశంలో బీఆర్ఎస్‌కు గట్టి ఎదురుదెబ్బ



- కాంగ్రెస్ పార్టీలోకి చేరిన కీలక నాయకులు
- అభివృద్దే లక్ష్యంగా కాంగ్రెస్ – కాట శ్రీనివాస్ గౌడ్



**పటాన్ చెరు, పిబ్రవరి 5, (సిరి న్యూస్):** ఇంద్రేశం మున్సిపాలిటీ పరిధి లోని బచ్చుగూడ 15 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సరిత భుజంగారెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఉప సర్పంచ్ జంగారెడ్డి, ప్రముఖ నాయకులు కరుణాకర్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కిష్టారెడ్డి, నవాబ్ గౌడ్, నాగార్జున రెడ్డి తదితరులు తమ అనుచరులతో కలిసి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ గారు పార్టీలో చేరిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ పార్లమెంట్ ఇంచార్జి నీలం మధు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో కాట శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, 11న జరగ నున్న మున్సిపల్ ఎన్నికల్లో బచ్చుగూడ గ్రామ ప్రజలందరూ ఐక్యంగా నిలబడి కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటు వేసి, 15వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి సరిత భుజంగారెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. ఇప్పటి వరకు పరిష్కారం కాని వీధి దీపాల సమస్య, త్రాగునీటి సమస్య, మౌలిక వసతుల కొరత వంటి ప్రజా సమస్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రాధాన్యతతో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. బచ్చుగూడ గ్రామ అభివృద్ధి, సంక్షేమం, నిజమైన ప్రజాపాలన కోసం ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ప్రజలను కోరారు.

# చిట్కుల్ లో కాంగ్రెస్ వినూత్న ప్రచారం

- 4వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి నీలం కవితకు మద్దతుగా కదిలిన మహిళలు
- ఇందిరమ్మ చీరలు ధరించి కాంగ్రెస్ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం



**పటాన్ చెరు, పిబ్రవరి 5 (సిరి న్యూస్);** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి చిట్కుల్ లో కాంగ్రెస్ అభ్యర్థి నీలం కవిత గురువారం వినూత్న ప్రచారం నిర్వహించారు. ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధిలో 4 వ వార్డు పరిధి లోని లక్ష్మి నగర్ కాలనీలో కౌన్సిలర్ అభ్యర్థి నీలం కవితకు మద్దతుగా మహిళ లోకం కదిలింది. తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన ఇందిరమ్మ చీరలను ధరించి మహిళలు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అందిస్తున్న సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నీలం కవిత ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లోని తెలంగాణ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేస్తూ ప్రతి ఇంటికి సంక్షేమాన్ని అందిస్తున్నారని ప్రచారంలో వివరించారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు ఉచిత బస్ ప్రయాణం, గృహ లక్ష్మి పథకం ద్వారా ప్రతి పేదోడి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందించడంతో పాటు మహిళలకు వడ్డీ లేని ఋణాలు అందిస్తూ మహిళల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న చేయూతను గుర్తుచేశారు. మహిళల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న తోడ్పాటును గమనించి ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.. మహిళలు, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



# కురుమ సంఘం భవనంకి ఆలయ భూమికి ఎలాంటి సంబంధం లేదు

- విలేకరుల సమావేశంలో కురుమ సంఘం పెద్దలు





**రామచంద్రాపురం(సిరి న్యూస్ 05):** రామచంద్రాపురంలోని కురుమ సంఘం భవనంకి, ఆలయ భూమికి ఎలాంటి సంబంధం లేదని కురుమ సంఘ ప్రతినిధులు అన్నారు. గురువారం సంఘం నాయకులు ఊరెల్ల యాదగిరి, కరికె సత్యనారాయణ విలేకరుల సమావేశం నిర్వయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కురుమ సంఘానికి చెందిన స్థలంపై అనవసరపు గొడవలు సృష్టిస్తున్నారని, గత 40 ఏళ్లుగా ఉన్న పాత కురుమ భావనని కూల్చి కొత్త భవనం నిర్మిస్తుంటే, ఊరికి సంబంధం లేని కొంతమంది వచ్చి వివాదం చేస్తున్నారని ఆరోపించారు. రామచంద్రపురం లో కులాల వారిగా స్థలాలు కేటాయింపులు జరిగాయని అందులో భాగంగా ప్రతి కులానికి సంఘం భవనాలు నిర్మించారన్నారు. కురుమ సంఘానికి కేటాయించిన తరువాతే పక్కన హనుమాన్ దేవాలయం నిర్మించారని, ప్రస్తుతం తమ సంఘం భవనం వల్ల ఆలయానికి, ఆలయ భూమికి ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. కావాలనే కురుమ సంఘం భవన నిర్మాణ విషయంలో రాజకీయం చేస్తూ ప్రజలను పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఈ చిల్లర రాజకీయాలు మానుకోవాలని లేని పక్షంలో ఎంత దూరమైన వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘ నేతలు మల్లేషం, నర్సింహా, గోవింద్, కృష్ణ, ఐలేష్, చిన్నా, రాకేశ్ రాజ్, ఇతర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 7న గుమ్మడిదలలో హరీష్ రావు రోడ్ షో

- భారీ బహిరంగ సభ కోసం ప్రాంగణం పరిశీలన



**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 5 ( సిరి న్యూస్):** గుమ్మడిదల మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికల సందర్భంగా ఈనెల 7వ తేదీన మాజీమంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు రోడ్డు షో తో పాటు బహిరంగ సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు బిఆర్ఎస్ పార్టీ గుమ్మడిదల మున్సిపాలిటీ ఇంచార్జ్ పట్నం మాణిక్యం, రాష్ట్ర నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలో 22 వార్డు లకు గాను జరుగుతున్న ఎన్నికల సందర్భంగా అన్నారం నుండి గుమ్మడిదల వరకు రోడ్డు షో కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం గుమ్మడిదలలో భారీ బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారం నుంచి గుమ్మడిదల వరకు రోడ్ షో అనంతరం సాయంత్రం 5 గంటలకు మున్సిపాలిటీ కేంద్రంలో సభ కార్యక్రమం నిర్వహించనున్నారు. స్థానిక పార్టీ నాయకులతో కలిసి సభ ప్రాంగణాన్ని పరిశీలించారు. సభ ఏర్పాట్లపై చర్చించి అవసరమైన చర్యలు తీసుకునేలా నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, పార్టీ నాయకులు వెంకట్ రామ్ రెడ్డి , సందీప్ గౌడ్,సంజీవరెడ్డి, సత్తిరెడ్డి, రవీందర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అందరికీ అందుబాటలో ఉండే నాయకుడు



**నర్సాపూర్ ఫిబ్రవరి 5 (సిరి న్యూస్) :** మున్సిపాలిటీ ఎన్నికల్లో భాగంగా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 1వ వార్డ్ రవి 4వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి లక్ష్మి రాజు యాదవ్ బుధవారం ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతుంది  రాజు యాదవ్ మంచి సేవ దృక్పథం గలవాడు ఆపదలో ఉన్నవారికి ఆదుకోవడంలో పేద వారికి సహాయం చేయడంలో ముందుండే వ్యక్తి రాజు యాదవ్  అంటారు కాలనీ లో ఏ సమస్య వచ్చిన ముందు ఉంటారు కాలనీలో సమస్యలు ఉంటే స్వంత డబ్బులు ఖర్చు చేసి అభివృద్ధి పనులు చేస్తారని కాలనీ వసూలు అంటున్నారు 1 వ వార్డ్ అభ్యర్థి రవి నీ గెలిపించే బాధ్యత తీసుకొని 1 వ వార్డ్ సమస్యలను తీర్చుటకు తన వంతు బాధ్యత తీసుకుంటానని ఓటర్ల వద్దకు వెళ్లి ప్రచారం చేశారు ఆయన మాట్లాడుతూ

- **1వ 4 వ వార్డు గెలుపే లక్ష్యంగా ప్రచారం**
- **ప్రతి కుటుంబంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందాయి**
- **గెలిపే లక్ష్యంగా ప్రచారం**
- **లక్మి రాజు యాదవ్**

కాంగ్రెస్ ప్రభుత్వంలో చేపట్టిన సంక్షేమ పథకాలు ద్వారా ప్రతి కుటుంబం లబ్ధి పొందింది గృహలక్ష్మి ఇందిరమ్మ ఇల్లు కొత్త రేషన్ కార్డులు ప్రజలకు అందించామని అన్నారు నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చెందాలంటే రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సహకారంతో నాలుగో వార్డ్ ను అభివృద్ధి చేస్తానన్నారు.. 4 వ వార్డు ఓటర్లు నన్ను ఆశీర్వదించి చేయి గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తారని నేను ఎప్పటికీ వారికి అందుబాటులో ఉంటానని వార్డు అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు  ఒక్కసారి నాకు అవకాశం ఇచ్చి చూడండి నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి చేస్తానని అన్నారు.. ప్రజల ఆశీస్సులు మద్దతుతో మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..








# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసుకుందాం.!



- ప్రచారంలో దూసుకుపోతున్న 11వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి రుక్మిణి గోపాల్ రెడ్డి

**నారాయణ్ ఖేడ్ ఫిబ్రవరి 5 (సిరిన్యూస్) :** మున్సిపల్ ఎన్నికల్లో నారాయణఖేడ్ మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రుక్మిణి గోపాల్ రెడ్డి ప్రచారంలో దూసుకుపోతున్నారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు కాలనికి చెందిన మహిళలు కలిసి 11వ వార్డులో ప్రచారం నిర్వహించడం జరిగింది. రుక్మిణి గోపాల్ రెడ్డికి ప్రజల నుండి మంచి ఆదరణ లభిస్తుందన్నారు. ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం హాయాంలో నారాయణఖేడ్ మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో నడిచిందన్నారు. తాము అందరికీ అందుబాటులో ఉంటూ ప్రజాసేవ చేయాలన్న తపనతో పోటీ చేస్తున్నామని తమను నిండు మనసుతో ఆశీర్వదించాలని రుక్మిణిగోపాల్ రెడ్డి ప్రజలను కోరారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ శేట్కార్. నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సహాయ సహకారాలతో 11 వార్డును మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్తామని వారు తెలిపారు.



# ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ అభ్యర్థి సంగీత

- సంగీత ఆంజనేయులు ప్రచారానికి ప్రజల నుండి స్పందన
- భారీ ఎత్తున పాల్గొంటున్న మహిళలు



**గుమ్మడిదల రూరల్, ఫిబ్రవరి 5 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల సంగీత ఆంజనేయులు ప్రచారంలో ముందుకు దూసుకుపోతున్నారు. గుమ్మడిదల మున్సిపాలిటీకి జరుగుతున్న ఎన్నికలలో 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఆకుల సంగీత ఆంజనేయులు ఇంటింటి ప్రచారాన్ని నిర్వహిస్తూ ఓటర్లను కలుపుకొని ఓటు హక్కు తమకు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ప్రజల నుండి పార్టీకి మంచి స్పందన లభిస్తుందని అభ్యర్థి సంగీత ఆంజనేయులు తెలిపారు ప్రచారంలో మహిళలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని తెలిపారు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా ప్రజలకు అండగా ఉంటూ పరిష్కారానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు. కాంగ్రెస్ తోనే అభివృద్ధి సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆకుల సంగీత ఆంజనేయులు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల సంగీత ఆంజనేయులు మాట్లాడుతూ తన భర్త గ్రామపంచాయతీ పాలనలో వార్డు సభ్యులుగా ఉండి ప్రజలకు సేవలు అందించాలని గుర్తు చేశారు. ప్రజలకు మౌలిక వసతులు కల్పనకు కృషి చేస్తారని తెలిపారు. 12వ వార్డులో ఉన్న సమస్యలను పరిష్కరించడమే ఏకైక లక్ష్యంగా ముందుకు పోతున్నానని తెలిపారు. వార్డులో అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందేలా చేస్తానని ఆమె తెలిపారు. ప్రభుత్వం ద్వారా వచ్చే మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తారని తెలిపారు.







# 12 వ వార్డులో బీఆర్ఎస్‌కి
# బ్రహ్మరథం పడుతున్న ప్రజలు






**తూప్రాన్ ఫిబ్రవరి 05 సిరి న్యూస్ :** తుఫాన్ మున్సిపల్ పరిధిలోని 12 వ వార్డులో గురువారం రోజు బొంది అరుణ వెంకట్ గౌడ్ ప్రచారం జోరుగా సాగుతోంది జనం బ్రహ్మరథం పడుతున్నారు ఎప్పుడు నవ్వుతూ నలుగురితో ఉండేవాడు కల్మషం లేనటు వంటి యువకుడు అందరితో కలిసి ఉండి తిరిగే వ్యక్తి బొంది అరుణ వెంకట్ గౌడ్ కు పూర్తి మద్దతు ప్రకటి స్తున్నారు ఆదరిస్తూ అక్కన్న చేర్చుకుంటున్న ఓటర్లు ఆదరించి గెలిపించండి అభివృద్ధి చేసి మార్చు కుందాం అభివృద్ధి పథంలో ముందుకెళ్దాం అత్యవసర పరిస్థితులలో ఏదైనా సమస్య వచ్చినప్పుడు మీ బిడ్డ లాగా ముందుండి అవసరాన్నిబట్టి ముందుకెళ్దాం ఎలాంటి స్వార్థం దురాశ కమిషన్లు ఇంటి నిర్మాణాల కోసం డబ్బులు ఆశపడనని అవసరమున్న చోట వెంటనే పనులను పూర్తి చేస్తానని ప్రజలకు హామీ ఇస్తు న్నానని ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు గత పాలకులు చేసింది ప్రజలకు కనిపి స్తుందని అన్నీ ఉన్నా అల్లుని నోట్లో శని ఉందన్నట్టు 12వ వార్డులో సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులు చెయ్యకపోవడం పట్ల కాలనీవాసులు ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు చిన్నపాటి పనులు జరగకపోవడం పట్ల ప్రజలు యువకులు కారు గుర్తుకే ఓటేస్తామని ముందుకు వస్తున్నారు కారు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తా నంటున్న 12 వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిని కారు గుర్తుకే మీ అమూల్యమైన ఓటు వెసి అందరూ ఆదరించి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు కలిసికట్టుగా ఉండి బొంది అరుణ వెంకట్ గౌడ్ 12 వ వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరుతున్నారు ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తూప్రాన్ పట్టణ మహిళా అధ్యక్షురాలు బొడ్డు రమ్య నాయకులు కార్యకర్తలు భారీ ప్రచారం నిర్వహించారు

